మూడురంగుల అంత మమ్మల్లు ప్రతిబోట
సీడంట్ను మోజు ఎక్కువైంది!

ఎన్ని లక్షలెన్ని ఏమెన్ని కాంగ్రేసు
పార్టీ బ్రహ్మరథము పట్టబీడుపు
అంగవడికి యింక అంగాబుజ్జేదు
దూలిస్తే కవిని నాకు చేవ!

బ్యాగంట జెల్లా వుండుంటె వుప్ప న
ర్వాగ్రహంలో కవిని పాల్గొమటి
ఆసినంత కామ్గు, ఆపూటకాపూట
బరిగిపోతె రాలు రాలమేలు!

చివాట్లు

సీ. పి యెమ్మెల్యే చీవాట్లుదిన్నాను
ఇంతదంతజేసి పీకా బ్రాసి,
యింత చన్నపనికి వీనాకు దిగతోకు
తెలుగుదేశం, కవిని శిక్ష కొట్ట!

రామరావు గొప్ప రాజర్షి, వుండొచ్చు
పదవికాంక్ష, దాంతొ పప్ప మనకు
కదలబోడు వర్మ గైకోరు కవియెంత
యయ్యబట్ట దెవిలొ దూర్చుకోరు!

కావలి రబుర్లు

కో ఆపరేటివ్ కాలనీలో వెలుస్తున్న ఎం. వెంకటేశ్వర్లు అనేవ్యక్తి మూడేళ్లుగా ఒక విల్ డింగ్ నరుపుతూ, రట్టించుకుంటూ ఇస్తూ నమ్మకం కల్గించుకొని, అమాయకులను ముంచి, మొత్తం 16 లక్షల రూపాయలతో ధార్మా పిల్లలతో అదృశ్యమై పోయాడట. కనీసం ఒక రూపాయైనా ఆరను ఎగగొట్టి వుంటానుకొంటున్నారు. అతని తల్లిదండ్రులు, పిల్లలిచ్చిన అప్పక్కడే వున్నారుగాని, అరనికారం లేకుండా వెళిపోయినట్లెతున్నారు.

ఈ విషయంగా టోపీ పెట్టించుకోవడం కావలి పౌరులకు కొత్తేమీ కాదనుకోండి!

* * *

కావలి టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సర్దన్న సమక్షంలో ఇటీవల జరిగింది. సుంకరి ప్రజాప్రతినిధులలో పనిచేయ లేకపోవడం అధ్యక్షుడు టీడీపీ కె. కృష్ణారెడ్డి 'జనశ్రీవాణి' ద్వారా చేసిన వ్యాఖ్యపై కదిరి, మార్కాపురం ప్రాంత నెల్లూరు మహిళా పాలిటెక్నిక్ నిర్మాణానికి రూ 200 లు సహాయం పంపిణీపై చర్చించారు. సూపరింటెండెంటు శ్రీ బి. రాధాకృష్ణారెడ్డి తెలియజేస్తున్నారు.

కలిగిన వారికి ఇటువంటి సుందీకరణంపై రాయగదా

అవార్డు వచ్చేసరికి అర్చనవెంటే అందరు!

అర్చన తెలుగింటిపిల్ల. కానీ అవార్డు వచ్చే వరకు ఎవరూ గుర్తించలేదు. ఇప్పుడు అర్చన తెలుగులో సినిమాలు తీయాలని నిర్మాతలు అర్చన కోసం క్యూ కడుతున్నారు. హీరోలు ఆమెతో నటించడానికి సుముఖంగా లేరన్నారు కొందరు నిర్మాతలు. ఆమెది పోలోరెసెంట్ రేంజ్ కాదన్నారు కొందరు. కానీ, ఆమెది ఎంత పెద్ద పోలోరెసెంట్ రేంజో ఇప్పుడు తెలుస్తోంది. ఎంతటి నటనో కూడా అంతే నిరూపించారు. ఇటీవల ఉత్తమ నటిగా జాతీయ అవార్డు లభించే సరికి కొందరు నిర్మాతలు ఆమెను బుక్ చేయడానికి తహతహలాడుతున్నారు. 'ఇంతకాలం మా అమ్మాయి గురించి' పట్టించుకున్న వారేలేరు. ఇప్పుడు అవార్డు వచ్చాక మా అమ్మాయిని బుక్ చేసుకోవాలనుకుంటున్నారా'' అని అర్చన తల్లి సుశీల ఒక నిర్మాతను అడిగేసిందట కూడా. ఏదిఏమైనప్పటికీ అర్చన త్వరలోనే మరింత బిజీ అయిపోతుందనడంలో ఎలాంటి సందేహమూలేదు.

అనూరాధ పెళ్ళి

నర్తకి అనూరాధ, సతీష్ అనే డాన్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌ని ఇటీవల వివాహమాడింది. త్వరలో తల్లికాబోతోంది కూడా. ఈ విషయం తెలిసి ఒకప్పుడు ఆమెతో సంబంధం ఉన్నట్లు చెప్పుకునే పెద్దమనుష్యులు కొందరు ఆమె కాలోపెరత్తి గట్టిగా చెప్పుకుంటున్నారు. నిర్మాత చెప్తే, ఆమె ఆ పక్క పూడిగొట్టింది కాని. ఇటీవల పెట్టుకునే ఫోటోల్లో కనిపిస్తోందట! ★



''తిరగబడ్డ తెలుగుబిడ్డ''లో బాలకృష్ణ, జగ్గ

చిన్న హీరోలకూ పెద్దకోర్కెలు!

వేసవికాలం వచ్చేసింది. కృష్ణలాంటి హీరోల చిత్రాల షూటింగ్‌లు వరుసగా ఊటీలో జరిగితే, చిరంజీవిలాంటి హీరోల చిత్రాల షూటింగులు కాశ్మీరులో జరుగుతున్నాయి. అయితే చిన్నచిన్న హీరోలు కూడా కొడైకెనాల్‌లాంటి శీతల ప్రదేశాలలో షూటింగులు పెట్టుకోమంటూంటే, నిర్మాతలకు ఏంచేయాలో తోచడంలేదు. హీరో రాజశేఖర్‌ను ఎవరైనా బుక్‌చేయడానికివెళ్ళితే, హీరోయిన్‌గా జీవితను బుక్ చేయమంటున్నాడు. జీవిత కాల్‌షీట్లు లేవంటూ ముందు బుకాయించినా అతర్వాత ఎక్కువ పారితోషికం ఇస్తామంటే, ఎలాగో సర్దుబాటుచేసి డేట్లు ఇస్తున్నట్లుచెపుతుంది.

> మద్రాసు
> సినిమా వార్తలు

నిర్మాతలకు తెలియనిదికాదు. అయినా, వీళ్ళతో సినిమాలు తీయక తప్పడంలేదు.

భానుచందర్ తొలగింపు

భానుచందర్‌కు ఎక్కువగా ఛాన్సులు లేవు. కెమెరామన్ నవకాంత్ నిర్మిస్తున్న ''జీవనగంగ'' చిత్రంలో ఒక హీరో రాజేంద్రప్రసాద్. రెండవ హీరోగా భానుచందర్‌ను బుక్‌చేసుకున్నాడు. ఐతే టైటిల్స్‌లోగాని, న్యూస్ బులిటన్లలోగాని తన పేరు ముందుండాలని షరతు పెట్టాడట భానుచందర్. ''ఎలా? నీకన్నా రాజేంద్రప్రసాద్ బాగా పాపులర్. అతని కే ఎక్కువ చిత్రాలున్నాయి. అతని పేరే ముందుండడం సబబు'' అని నవకాంత్ ఎంతో నచ్చజెప్పారట. భానుచందర్ వినక, అతను చిత్రంనుంచి తప్పుకోవలసి వచ్చింది.

మొత్తంమీద తొందరపడి భానుచందర్ ఒక చక్కనిచిత్రంలో మంచివేషాన్ని పోగొట్టుకున్నాడు. ముందు తనస్థానాన్ని సుస్థిరంచేసుకుని, రాజేంద్రప్రసాద్‌స్థాయికి ఎదిగాక ఇలాంటి వరాలు కోరుకొనివుంటే బాగుండేదిగాని, ఆ స్థితికి రాకముందే

—కొరవ 11 వ పేజీలో

ఊర్వశి శారదకు రాజకీయం ఉరఉర?

''భవిష్యత్తులో ఏమి జరుగనున్నదో ఎవరుచెప్పగలరు? దేశానికి నా సేవ అవసరమైనప్పుడు నేనుకూడా రాజకీయ రంగంలో ప్రవేశించవచ్చు'' అని అక్కినేని నాగేశ్వరరావు తరచు ఉపన్యాసాలలో ఉద్ఘాటిస్తున్నట్లే 'ఊర్వశి' శారదకూడా తన రాజకీయ ప్రవేశం గురించి సగర్వంగా తెలియజేస్తోందిటీవల. ''నాకు రావాల్సిన అవార్డులు వచ్చాయి. సంపాదించవలసింది సంపాదించాను. ఇక ఏ అసంతృప్తీ లేదు. రాజకీయాలలోకి ప్రవేశించి, ప్రజాసేవ చేయాలని వుంది. దాంతో నా జన్మ ధన్యమవుతుందను కుంటా,'' అన్నారామె.

ఇతరభాషా నిర్మాతలను ఆకర్షిస్తోన్న తెలుగు సినిమారంగం

''ఏమిటో మీ ముఖ్యమంత్రి ఎన్నో రాయితీలు కల్పించారట. తెలుగు చిత్రాలు తీస్తే ఎంతో లాభదాయకంగా వుండేలా తోస్తోంది,'' అంటూ ఇద్దరు ముగ్గురు తమిళ చిత్రనిర్మాతలు హడావిడిగా తెలుగు చిత్రాలను నిర్మించడానికి నిశ్చయించారు. ఇదితెలిసి పలువురు కన్నడ, మలయాళ చిత్రనిర్మాతలుకూడా తెలుగు సినిమా రంగంలో ప్రవేశించడానికి నిశ్చయించారు. ఇందువల్ల పూర్తిగాలాభించేది రేట్లుపెంచేసే నటీనటులకుమాత్రమే.

ఇప్పటికే విడుదలయ్యే ప్రతిచిత్రాన్నీ చూసేటిపిక తెలుగు ప్రేక్షకులకులేనప్పుడు ఇతర భాషా నిర్మాతల తెలుగు చిత్రాలను కూడా చూసేంత టైమ్, ఓపిక, డబ్బు ఎక్కడుంటుంది? ❖

అమెరికాలో నిర్మించినా తెలుగు సినిమా బుద్ధి పోలేదు — చిన్నికృష్ణుడు

ఎందువల్లనో ఇటీవల జంధ్యాల దర్శకత్వంలో తయారయ్యే చిత్రాల్లో అవసత్వం లోపిస్తూవుంది. ఇందుకు తాజా తార్కాణం ''చిన్నికృష్ణుడు'' చిత్రం.

భమిడిపాటి రాధాకృష్ణ కథకు జంధ్యాల మాటలువ్రాసి దర్శకత్వం వహించారు. అమెరికా నివాసి డాక్టర్ కె. సుభాకర సమర్పణలో ఈ చిత్రాన్ని సుబ్బారావు నిర్మించారు.

పురాణ యుగంలో లవకుశులు, విడిపోయిన తల్లిదండ్రులు సీతారాములను కలిపారట. భరతుడు, తన తల్లిదండ్రులు శకుంతల దుష్యంతులను కలిపాడట. వారి అడుగుజాడల్లో భరత్ అనే అబ్బాయి ఆపోహలకు గురై అమెరికాలోవున్న తండ్రిని, ఇండియాలోవున్నతల్లిని కలుపుతాడు. చెట్టంత అబ్బాయి భరత్ తన తల్లిదండ్రులను కలపటంలో అబ్బురంలేదు. చిన్నారిపాపలు, మనస్పర్థలతో విడిపోయిన తల్లిదండ్రులను కలిపిన చిత్రాలు కొన్ని మనం ఇదివరకే చూశాం. ఇందులో కొత్త ఏమీలేదు. ఇటులావుండగా, లవకుశులు, భరతుడు తమ తల్లిదండ్రులను కలిపిన సామ్యం తీసుకోవటం ఎవరూ కాదనరుకాని ఆ పురాణఘట్టాల్లోని హుందాతనం ఈ చిత్రంలో కనిపించకపోవటమే బాధాకరం.

> చిత్ర సమీక్ష
> ★
> గిద్దలూరు గోపాలరావు

కథలో కించిత్తుకూడా బలంలేదు. దర్శకత్వంలో విలువలేదు. మాటల్లో పసలేదు. పాటల్లో చెప్పుకోదగ్గది ఒక్కటీలేదు. సంగీతంలో ప్రావీణ్యంలేదు. ఒక్కటీ బరువైన పాత్రగాని, సరైనపాత్రగానిలేదు. వున్నదంతా చొప్పదంటు సన్నివేశాలు, అర్థంలేని సంభాషణలు, బోరుకొట్టించే సన్నివేశాలు, ఈ చిత్రాన్ని చాలాభాగం అమెరికాలో తీశామని జంధ్యాల చెప్పుకోవటానికి తప్పచేసేమోగాని అందువల్ల ఈ చిత్రానికి కలిగిన మేలు ఏమీలేదు. అమెరికాలో కూడా హీరోహీరోయిన్ల డ్యూయెట్లు పాడుకొంటూ రోడ్లమీద పడిగెత్తడం, రాకీలతో ఫైటింగులు చెయ్యటం చూపటంతప్ప దర్శ

—కొరవ 11 వ పేజీలో

బ్రాహ్మణ మహాసభ - నెల్లూరు

సర్వసభ్య సమావేశము 1-5-88 తేది ఆదివారం సా॥ 4 గం॥కు ఆంధ్రసభ భవనమున జరుగును. సభలో పాల్గొని సభ్యులుగా చేరవలసినదిగా ప్రార్థన.

చతుర్వేదుల నరసింహమూర్తి
కార్యదర్శి
16/896, అత్తిచోట అగ్రహారం, నెల్లూరు-524 001



AVAILABLE IN WHITE, OASIS GREEN, LIGHT BLUE & BUFF COLOURS

ALLWYN

2000 S.L. REFRIGERATORS

SALES & SERVICE

BABU ELECTRONICS

Kapu Street, NEL' ORE Ph : 4212

నేడే శుభారంభం

29-4-88 తేది



శాంతి విలాస్ ఏ.సి.

వెజిటేరియన్ కాఫీ & భోజనం

చిన్ని ఇంటర్నేషనల్

ఇందిరాభవన్ రోడ్డు - నెల్లూరు-1

1444

పంచి పరివర్తనం
అమ్మబడును
ఇసనాక రమణారెడ్డి
ఆర్లీపురం.
ఫోన్ : నెల్లూరు 3522

కావలి డి॥ ము॥ కోర్టులో
O S 395/78
1' 0/83

అంజలి రామనాయుడు -వాది
(1) షేక్ రసూల్ మొహిదిన్
(2) అంజలి పాపనాయుడు
-ప్రతివాదులు

యీ నెంబరులో యీ క్రింద వ్రాసిన 2 వ ప్రతివాది తాలూకు స్థిరాస్తిని యీ కోర్టులో 27.6.88వ తేదియం 10 గంటలనుండి వేలంకు పాటలు పాడుదుం తుమ. కావ పాడలసినవారుపాటలో పాల్గొన వచ్చును. నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా కావలి సబ్ రిజిస్ట్రరులో చేరిన గట్టుపల్లి గ్రామంలో 2వ ప్రతివాది తాలూకు కెల్లంకి పాపనాయుడు ఆస్తిఅయి వేలం కావలసిన ఆస్తివివరం.

1 పట్టా నం. 6 సర్వే నం. 138లో య 2.72 ట్లు హె 1.097 లో య 1.36 ట్లు హె 0.547 మాగాణిభూమికి హద్దులు [తూర్పు]పాపదలం కాల్వ [దక్షిణం] కిలారి లక్ష్మయ్య భూమి[పడమర]పాపదలం కాల్వ [ఉత్తరం]అత్తోటి పాపయ్యభూమి యిందు లోని య 1.36 ట్లు హె 0.547

వాది క్రయం 4000/-
అమీనా క్రయం 6800/-

(2) 2 639 పట్టా సర్వే 330/2 బి య 4.96 ట్లు హె 1.929లో య 1.60 సెంట్లు హె 0.648 భూమికి హద్దులు [తూ] శ్రీరాములువారి దేవస్థానం భూమి [ద] కెల్లంకి ఓన్నయ్య భూమి [ప] షేకు యమాంసాహెబు భూమి [ఉ] రోడ్డు యీ హద్దులలోని య 1.60ట్లు మాగాణి హె 0.648 వాది క్రయం రూ 4500/-
అమీనా క్రయం రూ 8000/-

(3) సర్వే 238 య 8.18 ట్లు హె 8.318 లలో య .20 ట్లుహె 0.1486 మాగాణిభూమికి హద్దులు [తూ] వినుకొండ పెంచలయ్య భూమి [ద] పిరాజ్ నన్నెసా హెబ్ భూమి [ప] గవర్నమెంట్ ట్యాంక [ఉ] పిరాన్ కాదర్ సాహెబ్ భూమి యీలోని య 1.20ట్లు హె 0.486
వాది క్రయము రూ 3200/-
అమీనా క్రయము రూ 6000/-

(4) సర్వే 382/2బి య 0.79ట్లు హె 0.320 మా గా జి
వాది క్రయము రూ 2500/-
అమీనా క్రయము రూ 3950/-

ఔలో గ్రామంలో 1 టవ ప్రతివాది షేకు కాదరు మొహిదీన్ తాలూకు ఆస్తి అయి వేలంకావలసిన ఆస్తి వివరం 3 109 పట్టా సర్వే 257 బి.బి 1 లలో య 0.72 ట్లు హె 0.291
వాదిక్రయము 2000/-
అమీనా క్రయము 3600/-

(6) 3 109 పట్టా సర్వే 255/1 య 1.98 ట్లు లో హె 0.777 లలో 98 ట్లుకు హద్దులు [తూ] దేవరకొండ వెంకటస్వామి భూమి [ద] రోడ్డు పడమర షేకు దం తుల్లా భూమి [ఉ] పాదదం కాలు యీలోని యం 0:98 హె 0.377
వాదిక్రయము రూ 2800/-
అమీనా క్రయము రూ 4650/-
దారా వరసింహశాస్త్రి
వాది అడ్వొకేట్

శీనయ్య

(2 వ పేజీ కొరవ)

శ్రీరంగారెడ్డి అ వి గి తే కొడవలూరు మండలం అడ్డ్ చేసుకున్నాసుగాని. నేను ఓటువేయలేదు.

వ.వి: రాష్ట్రకాంగ్రెస్‌లోని పలువురు మీకు ప్రత్యర్థులుకారా?

శ్రీ.రె: అందర్లం. వెంగళరావు. శివశంకర్ పి. వి. నరసింహారావులు మంగ్స్ మా వారు అనుకూలురే!

ప్ర.వి: జనార్ధనరెడ్డి సంగతేంటి?

శ్రీ.రె: అయనతోనూ నాకు ఏ గొడవేముంది?

వ. వి. రాజీవ్‌గాంధీ అనేకొస్తే, జిల్లా రాజకీయాలలో జనార్ధన రెడ్డి తో కలిసి పోతారా?

శ్రీ. రె. రాజీవ్‌గాంధీ పంచాయితీ స్థాయికి దిగజారి రాజీలు చేసుకోమంటారని నేనుకోను.

వ. వి. గూడూరుకు జనార్ధన రెడ్డి కి కాంగ్రెస్ టిక్కెట్ ఎస్తే మీరు పని చేస్తారా?

శ్రీ. రె. టిక్కెట్ ఎవరికి వచ్చినా చేస్తాను. తెలుగుదేశంలో వున్నప్పుడు జిల్లాపరిషత్‌కు, సెంట్రల్‌బ్యాంక్‌కు నేనడిగిన వారికి టిక్కెట్లివ్వలేదు. అయినా రక్తం ధారపోసి పని చేసి గెల్పించాను. కాంగ్రెస్‌లో చేరినా అదే పరిస్థితి. చిన్నప్పుడు చేసిన సంగతులు అడగవద్దు. అవన్నీ తెలియక చేసినవి.

ఇట్లా సాగింది ప్రశ్నోత్తరాల కార్యక్రమం. శ్రీనివాసులురెడ్డిగారు జనార్ధనరెడ్డి విషయంలో మాత్రం ఏ మాటా పొల్లు పోకుండా వుండడానికి ఎన్ని మెలికలు తిప్పి అడిగినా తొణకకుండా సమాధానాలిచ్చారు. రేపు కాంగ్రెస్‌లో చేరినా జిల్లా రాజకీయాలలో మొదలయ్యే ముఠా కుమ్ములాటలకు ఈ మాటలలోనే నాంది ప్రస్తావన కన్పించడంలేదా?

అసలింతకీ శ్రీనివాసులురెడ్డిగారు కాంగ్రెస్‌లో చేరుతాననిచెప్పే రాజీవ్‌గాంధీ ఏమని సమాధానం చెప్పినట్లు? సంతోషంగా స్వాగతిస్తున్నానని చెప్పాడా? నిదానించి చూద్దామన్నాడా? ఏమీ బదులుచెప్పలేదా? ఈ విషయం మాత్రం శ్రీనివాసులురెడ్డిగారు వివరంగా చెప్పలేదు. ఆయన కాంగ్రెస్ ప్రవేశాన్ని జనార్ధనరెడ్డి ప్రతిఘటిస్తాడో లేదోకాని, అనం సంజీవరెడ్డిగారు మాత్రం అప్పుడే అడ్డుపుల్ల వేశాడు. రాజీవ్‌గాంధీ ఆహ్వానిస్తే చేర్తానని చెప్పడానికి ఈయనేమైనా జాతీయ నాయకుడా, ఎన్టీఆర్‌తో కలిసితిరిగి ఆయన అహంకార జాడ్యం ఈయనకూ అంటుకున్నట్లుంది, అని ఎద్దేవాచేశారు సంజీవరెడ్డి.

ఎన్టీఆర్‌ను తిరుగు రాష్ట్రమంతా పర్యటించేసరికి తాను రాష్ట్రనాయకుల సరసన చేరిపోయినట్లే భావిస్తున్నాడు శ్రీనివాసులురెడ్డి. తన శీనయ్య సేన రాజకీయసంస్థ కాదంటూనే కాంగ్రెస్‌పార్టీలో విలీనం చేస్తున్నానంటున్నారు.

* * *

అదేరోజు సాయంత్రం కోటలో బహిరంగ సభ జరిగింది. గూడూరు డివిజన్ మండలాధ్యక్షులందరూ తన ఇంటి ముంగిట నిలబడతారనుకున్నాడుకాని. చంద్రశేఖర రెడ్డి చల్లిన మత్తుమందు ప్రభావంవల్ల ఆరోజు వారంతా కోటకు దారి మర్చిపోయినట్లున్నారు. అలోటును కోపూరుతాలూకా శీనయ్య అనుచరులు, పొదలకూరు, దేజర్ల కాంగ్రె మండలాధ్యక్షులు పూడ్చారు. సభలో విశేషాలేమీలేవు. అన్న మీద తమ్ముడు ఆకాశమంత ఎత్తు ఎగరడంతప్ప!

ఇళ్ల మోసం

(6 వ పేజీ కొరవ)

టౌనులో అమ్మే ఇళ్ళస్థలాలకు విధిగా మునిసిపాలిటీలో ప్లాన్ అప్రూవ్‌చేయించుకోవాలి. అందుకోసం ప్రతి ఎకరాకు పది సెంట్లు పోలం పార్కు, స్కూలు వంటి కమ్యూనిటీ అవసరాలకు వదలిపెట్టాలి. ప్రధాన వీధులకు 40 అడుగులు, బ్రాంచి రోడ్లకు 33 అడుగులు వదలాలి. ఈరెండు రోడ్లకు లెవల్ చేయించాలి. డ్రైనేజీ వసతి చూపించాలి. మంచినీళ్ళ సౌకర్యం వుందో లేదో పరిశీలించాలి. కరెంటు స్తంభాలు నాటించాలి. బెటర్‌మెంట్ ట్యాక్సు కట్టాలి. ఇవన్నీ జరిగిన తర్వాతకాని ఇళ్ళస్థలాలు అమ్మడానికిలేదు.

అయితే నెల్లూరులో వ్యాపారంచేస్తున్న ముప్పాతికవంతు రియల్ ఎస్టేట్ సంస్థలు మునిసిపల్ ప్లాన్ అప్రూవల్‌కు దరఖాస్తు చేయవు. స్థానిక పంచాయతి సర్పంచ్ గడ్డాలు పట్టుకుని ప్లాన్ అప్రూవల్ అయినట్లు ముద్ర వేయించుకుంటారు. అన్నీ మైనర్ పంచాయితీలు కాబట్టి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు వుండరు. రూల్సును ఖచ్చితంగా పాటించడం సర్పంచ్ కి అలవికానిపని. దానితో ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు నల్లేరుమీద బండినడకలాగా ప్లాన్ అప్రూవల్స్ అయిపోతాయి. ఆ స్థలంలో లాలివంటి రోడ్లుండవు, సైడుకాలువ లుండవు, చెట్లు పుట్టలుకూడా పూర్తిగా కొట్టరు. కమ్యూనిటీ అవసరాలకు స్థలం వదలడమనేది కలలోకూడాజరగదు ప్రతి అంగుళంలోని ప్రత్యంగుళాన్ని ఇళ్ళస్థలం క్రిందే మార్చి సొమ్ముచేసుకుంటున్నారు.

వీరుచేసే మరొక పెద్ద దగా- ఎక్కడెక్కడో దారిడొంకలుకూడాలేని స్థలాలను గ్రాండ్ ట్రంకురోడ్డుకు అనుకుని వున్నట్లు చూపి మాయచేయడం. పత్రికలలో ఒక ప్లాను ప్రచురిస్తారు. అందులో పెద్దాసుపత్రి, నిప్పో ఫ్యాక్టరీ, అయ్యప్ప దేవాలయం వంటి సంస్థలను గుర్తుపెడతారు. వాటికి చాలాదగ్గరలోనే తమకాలనీ వున్నట్లు చూపెడతారు. ఆ ప్లాను స్కేలు ప్రకారం గీచిందికాదు; అందువల్ల పెద్దాస్పత్రికి, కల్లూరుపల్లికి ఫర్లాంగ్ దూరం అని చూపినా తెలియనివారు బుట్టలో పడిపోవడం సహజమైపోయింది. నిజానికి ఈ రియల్ ఎస్టేట్‌లు నెల్లూరుకు పది, కిలోమీటర్ల దూరంలోకూడావుంటున్నాయి. వెంకటాచలం రిజర్వు ఫారెస్టు మధ్యలో వున్న పట్టాపొలాన్ని ఒక కంపెనీ ఇళ్ళస్థలాలక్రింద మార్చి అమ్ముతున్నదంటే ఈ దగా ఎంత శృతిమించిపోయిందో అర్థం చేసుకోవచ్చు.

ఈ రియల్ ఎస్టేట్ కంపెనీల రంగులవలలో చిక్కి ఇటు రైతులు, అటు మధ్యతరగతి గృహస్తులు పడుతున్న కష్టాలు అన్నిన్నికావు. వాటన్నిటి పైవారం వివరంగా చర్చించుకుందాం!

—మా ప్రత్యేక విలేఖరి

ఎమ్మెల్యేలు

(6వ పేజీ కొరవ)

తెలియదుగాని శ్రీ మాదాల జానకిరాం చాలా కాలానికి మరలా రంగప్రవేశం చేయడం విశేషం. ఆయన ఇప్పుడంటే ఇప్పుడు దిగలేదు; మండల ఎన్నికల సమయంలోనే దిజయం చేశారు. వరికుంటపాడు మండల ఎన్నిక బాధ్యతను జానకిరాం స్వీకరించారట; అప్పుడు అక్కడ కాంగ్రెస్ ఓడిపోయినా, మొన్న దుత్తలూరు ఉపాధ్యక్షతను తెచ్చి కాంగ్రెస్‌కు అప్పగించారట. పంచాయితీ ఎన్నికలలో శ్రీ మాదాల తిమ్మయ్య కోపూరు తాలూకా సేద్యాన్ని కొంగలుదోలి న్యరవాన పగ్గాలు ఎన్నికల పేరు కేంద్రీకరించారు. 1978 లో ఒక



..డిగారి సన్మాన పరంపరలో భాగంగా నెల్లూరు సిఫ్కా తరపున అధ్యక్షుడు సుబ్బారావును హైదరాబాదులో రవీంద్రభారతిలో సన్మానిస్తున్న ముఖ్యమంత్రి ఎన్టీరామారావు.

పోయిన తర్వాత ఖహూశా ఉదయగిరి తాలూకాలో జానకిరాంగారి పునర్దర్శనం ఇదే ననుకుంటాము.

24 తేది సమావేశం విశేషం ఇదేకాదు; మరేదో వుంటుంది. నియోజక వర్గంలోని కాంగ్రెస్ సర్‌పంచ్‌లు, మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు అందరూ కలుసుకొని శాసన సభ పూర్వాపర్వాలన్ని చర్చించివుండే వుండవచ్చు. ఎంతవరకు నిజమో తెలియదుకాని ఈసారి ఉదయగిరి శాసనసభ స్థానం రాజమోహన్‌రెడ్డి జానకిరాంకు వదలేటట్లు; పాపిరెడ్డిగారి ఒంగోలు పార్లమెంటు సీటును జానకిరాం రాజమోహనరెడ్డికి ఒత్తం చేసేటట్లు ఇరువురి మధ్య ఒక అవగాహన కుదిరినట్లు మండల ఎన్నికల సమయంలో వినిపించింది. రాజమోహన్‌రెడ్డి అధ్యక్షుడుగా, జానకిరాం ప్రారంభకుడుగా 24 తేది సమావేశం జరిగిందంటే అటువంటి అవగాహన ఏదో వుండివుంటుందని వూహించడంలో ఆశ్చర్యమేముంది? వున్నా తప్పేముంది? వుద్దేశ్యం ఏదైనా కావచ్చు; కాని నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్యులందరూ ఒకచోట కలసుకోవడం, పరిస్థితులు చర్చించుకోవడం సంస్థకు మంచిది.

24 తేది సమావేశం వివరాలు తర్వాత నివేదిస్తాము.

Phone : 3593 — Estd : 1985

COMP-U-TEACH

an all India organisation with over 100 centres offers expert coaching in

BASIC. COBOL. dBASE. WP. LOTUS 1 2 3

14/452 Trunk Road NELLORE-524 001
(opp. Mafatlal Show Room)

A fresh batch commences on 9th of every month

జవహర్ భారతి అభివృద్ధికమిటీ, కావలి

సంస్థాగత బోధన,

EAMCET ఎమ్‌సెట్ కై శిక్షణ

1988-89 విద్యాసంవత్సరం ప్రారంభం జులై 1, 1988 నుండి సీనియరు, జూనియరు, విద్యార్థులకు జవహర్‌భారతి ప్రాంగణములో మేథమేటిక్సు, ఫిజిక్సు, కెమిస్ట్రీ, బాటనీ, జువాలజీ, కామర్సు సబ్జెక్టులలో సంస్థాగత బోధనా తరగతులు అనుభవజ్ఞులు, సమర్థులు అయిన అధ్యాపకులచే నిర్వహింప బడతాయి, అలాగే సీనియరు ఇంటరు విద్యార్థులకు ఇంజనీరింగు, అగ్రికల్చర్, మెడిసిన్, కామన్ ప్రవేశ పరీక్ష (ఎమ్‌సెట్) కొరకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని సంవత్సరం పొడవునా నిర్వహించడం జరుగుతుంది.

డిగ్రీ తరగతులలో అకౌంటెన్సు, కాస్టు అకౌంటెన్సు, స్టాటిస్టిక్సు సబ్జెక్టుల యందుకూడా సంస్థాగత బోధన జరుగుతుంది.

బోధనా రుసుము తదితర వివరాలకొరకు కళాశాలఅభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కూడా అయిన ప్రిన్సిపాలు గారిని సంప్రదించవలసిందిగా కోరుతున్నాము.

అధ్యక్షుడు,

నెల్లూరు సంగతులు

(… పేజీ తరువాయి)

బళ్ళారి రాఘవ వర్ధంతి

బళ్ళారి రాఘవ వర్ధంతి ఉత్సవం శ్రీగాడే పల్లి రామయ్య అధ్యక్షతన రాఘవ స్మారక భవనంలో జరిగింది. శ్రీ వైద్యుల శ్రీనివాస రావు, నాటక రచయిత, నటుడు శ్రీ నంది రాజా సుబ్బారావు, శ్రీ పి. సత్యనారాయణ ప్రసంగించారు. శ్రీ … వందన సమ ర్పణ చేశారు.

పరశురామ జయంతి

పరశురామ జయంతి మొన్న 19 తేది … వి. ఎస్. కల్యాణ సదన్ లో జరిగింది. శ్రీ దత్త మందిర స్థాపకుడు శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యం అధ్యక్షించారు. … బ్రాహ్మణ మహాసభ అధ్యక్షుడు డాక్టర్ పి. ఎస్. ఆర్. కె. మూర్తి, శ్రీ పోలూరి హనుమజ్జానకీ రామ శర్మ, శ్రీ కృష్ణారావు, శ్రీ సూరి ఆదినారాయణ శర్మ, శ్రీ వతు ర్వేదుల నరసింహ మూర్తి ప్రసంగించారు. శ్రీ ఎస్. శ్రీహరిరావు వందనాలు చెప్పారు.

పరిశ్రమలపై పుస్తకాలొచ్చాయి

నె. జి. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీవారివద్ద కొన్ని పరిశ్రమలు, సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి పుస్త కాలు రష్యానుండి వచ్చాయట. కావలసిన ఔత్సాహిక పారిశ్రామికులు ఆఫీసులోని సర్వోదయ కాన్వెంట్ చిరునామాకువచ్చి వివరాలు తెల్సుకోవచ్చునని ఛాంబర్ కార్య దర్శి శ్రీ వావిళ్ళ సుబ్రహ్మణ్యం తెలియ జేస్తున్నారు.

ఆ పుస్తకాలివి : ఎక్విప్‌మెంట్ ఫర్ ప్యాకింగ్ మిల్క్ అండ్ డెయిరీ ప్రొడక్ట్స్; ఆల్కహాలిక్ డోసింగ్ అండ్ ఫిల్లింగ్ మెషీన్; బటర్ ప్రాసెసింగ్ ఎక్విప్‌మెంట్; ఐస్ క్రీమ్ ప్రొడక్షన్ ఎక్విప్‌మెంట్; బ్రెడ్ బేకింగ్ ఓవెన్; ఎక్విప్‌మెంట్ ఫర్ మెకానికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ మిల్క్; సపరేటర్స్ ఫర్ ఫుడ్ ఇండస్ట్రీ.

వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి28 నుండి 7మొన్న తేదివరకు వైభ వంగా జరిగాయి. ప్రఖ్యాత నర్తకీమణులు కుమారి మంజుభార్గవి, ఉమారామారావు, కొత్తపల్లి పద్మ, శోభానటరాజన్, విద్యా సుబ్రమణ్యన్, సుమిత్ర, సునంద నృత్య ప్రదర్శనల ప్రతి సాయంత్రం నెల్లూరీ యులకు కన్నులపండువ చేశాయి. ధర్మ కర్తల మండలి అధ్యక్షుడు శ్రీ తుమ్మల సుబ్బారెడ్డి కార్యక్రమాలను జనరంజకంగా నిర్వహించారు.

మెడికల్ రెప్రజెంటేటివ్స్ సంఘం

ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రెప్రజెంటెటివ్స్ యూనియన్ నెల్లూరు జిల్లాశాఖ అధ్యక్షుడుగా శ్రీ దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షుడుగా శ్రీ రమణమూర్తి, కార్య దర్శిగా శ్రీ కృష్ణమూర్తి, సంయుక్త కార్య దర్శిగా శ్రీ జి. వి. నాగరాజారావు, కోశాధి కారిగా శ్రీ కృష్ణకుమార్ ఎన్నికైనారు. తమకోర్కెల సాధనకోసం మెడికల్, సేల్స్ రెప్రజెంటెటివ్‌లు మే 6 తేది ఒక్క రోజు సమ్మె చేస్తారట.

విశ్వకర్మ యువజన సంఘం

జిల్లా విశ్వకర్మ యువజన సంఘం అధ్యక్షుడుగా శ్రీ ఎస్. సత్యనారాయణా చార్యులు, ప్రధాన కార్యదర్శిగా పి. శాం బ్రహ్మం ఆచార్యులు, కోశాధి కారిగా పి. రవి ఆచార్యులు ఎన్నికైనారు.

చిత్రసమీక్ష

(9 వ పేజీ తరువాయి)

రుడు ఇంత ఏ గొప్ప దూ ప లే క పోయారు. అమెరికా వెళ్ళినా దర్శకుడిలో తెలుగుసినిమా జడ్డిపోలేదు.

గోపాలరావు, కాంత ప్రేమించుకుం టారు. గోపాలరావు అమెరికా వెళ్ళేందుకు కాంత తన సహాయం చేస్తుంది. అమెరికా వెళ్ళేముందు కాంతను శారీరకంగా కలు స్తాడు. కాంతకు బిడ్డకలుగుతాడు. అమెరి కాలో ఉద్యోగం దొర్కా స్థిరపడ్డ తర్వాత కాంతను అమెరికాకు తీసుకెళ్ళి పెళ్ళిచేసు కుంటానని గోపాలరావు చెప్పిపోతాడు. గోపాలరావు కాంతను ప్రేమించటం ఇష్టం లేని కాంత సవతి తల్లి కూతురు గోపాల రావు వ్రాసే జాబులు కాంతకు చేరకుండా కాంత మరొకరిని ప్రేమించిందని గోపాల రావుకు వ్రాస్తుంది. తన తండ్రి గోపాల రావు అమెరికాలో వున్నాడని తెలుసు కుంటాడు కాంత కొడుకు భరత్. తన మిమిక్రీ ప్రదర్శనలు ఇచ్చే నెపంతో ఒక సాంస్కృతిక బృందంలో అమెరికావెళ్తాడు భరత్. తన తండ్రి గోపాలరావును కలుసుకొని అపోహలు తొలగించి, తల్లిని తండ్రిని ఒకటి చేస్తాడు. ఇదీ కథ.

కాంత పాత్ర చేత ఏ అవివాహిత స్త్రీ చెయ్యకూడని తప్పు చెయ్యించాడు దర్శ కుడు. పెళ్ళికాక ముందే అమెను గర్భ వతిని చేశాడు. పెళ్ళికాకుండానే విధవను చేపించాడు. అంతే కాదు; ఏ భారత స్త్రీ చెయ్యకూడని పని మరొకటి చెయ్యించాడు. భర్త బతికుండగానే నొసటి కుంకుమ తుడిచి జీవించటం. దీనికి కారణం తనకు భర్త వున్నాడని చెప్పుకునే ధైర్యం లేక పోవటం. స్త్రీ తత్వానికి పిరికి తనం నూరి పోసే ఇలాంటి దర్శకులు తయారు కావటం మహిళా లోకం దౌర్భాగ్యం.

ఇందులో చూపిన సాంస్కృతిక బృం దం ఎంత చౌకబారుగా వుందో, వీరు అమె రికాలో ఇచ్చిన ప్రదర్శనలు ఎంత చప్పగా వున్నాయో వేరే చెప్పనవసరం లేదు. భరత్ పాత్రద్వారా ప్రదర్శించిన మిమిక్రీ మామూలువే. ప్రత్యేకత లేదు.

భరత్‌గా రమేష్ చురుగ్గా నటించాడు. కుష్బూ హీరోయిన్‌గా హీరోతో ఎక్కు గానే కులికింది. కాంతగా భారతి, గోపాల రావుగా శరత్ బాబు బాగానే నటించారు. బ్రహ్మానందం, ఇండియాలో కృష్ణమూర్తి గాను, అమెరికాలో రామమూర్తిగాను కొంత నవ్వించారు. వీరభద్రరావు ఆరని నాటక బృందం నిర్వీర్యంగా వున్నాడు. ఫోటోగ్రఫీ బాగుంది.

★

ఇది కథకాదు

(4 వ పేజీ తరువాయి)

నిద్రలో పక్కాడు రంగడు. పొలానికు నీళ్లపెట్టేపని ముగించుకొని చీకట్లోనే పడి ఇంట్లో కొచ్చాడు సూరిగాడు. దర్వాజందాకి పక్కాగా దూరముండగా కరెంటు బల్బు ఆరిపోయింది. అదుర్దాగా అడుగులేస్తున్న సూరిగాడికి మల్లి గొంతు వినిపించింది అస్పష్టంగా.

"ఇవనంద్రా!" అన్న మల్లి స్వరం విని పరుగు ప్రారంభించాడు. అ డ గు దగ్గరకొచ్చేసరికి రంగడు వేలమీదపడి కొట్టుకుంటున్నాడు. చీకట్లోనే తడిమి దాని పరిస్థితిని అర్థంచేసుకున్నాడు సూరిగాడు.

కాసేపట్లో గుర్తుపట్టి… కాళ్ళు చేతులు కట్టేసివున్నారెవరో. కట్లు విప్పినతర్వాత "ఎవరో వ డు గు రొచ్చి అమ్మనెత్తుకు పోయారు. చీకట్లో ఎట్లాపోయిందీతెలీదు" అంటూ జరిగిన ఘటనాన్ని వివరించాడు.

చటుక్కున సుబ్బారెడ్డిల్లు గుర్తొచ్చి, ఒకే దంగా, మవ్విళ్ళ … మనిందికళ్ళ నేవిప్పుడేవస్తానని పరుగెత్తుకెళ్ళాడు సూరి గాడు.

అప్పటికే మల్లి మాణం బిగొట్టుకుని ఏ డ్చు కుం టూ తను గుడిసెముందరకు వాళ్ళొస్తున్నట్టువచ్చి గుడిసెముందు పడి వున్న కొడుకుని గమనించింది. ఓపిక నంతా కూడగట్టుకుని వాణ్ణిలేవనెత్తింది. రంగడు నిద్రగులు తక్కువంటున్నాడు. గట్టిగా "ఓ మామా!" అంటూ అరిచింది మల్లి.

ఆ అరుపుకి ఇరుగుపొరుగు ఇళ్ళ వాళ్ళు నిద్రలేచి బయటకొచ్చారు. ఎవరో తెచ్చిన లాంతరు వెలుతుర్లో కొడుకుని చూచి బావురుమంది మల్లి. "పాము కరి చిందిరా!" అన్నారొకరు వాళ్ళల్లో. "ఓ నాయనో!" అంటూ రోదిస్తున్న భార్యస్వరం దూరాన్నుంచి విని పరుగు పరుగునవచ్చాడు సూరిగాడు.

అక్కడి దృశ్యం చూడగానే సూరిగాడి గుండె పగిలిపోయింది.

రివ్వున వీచిన గాలికి ఎవరో తెచ్చిన లాంతరుకూడా ఆరిపోయింది. ఇప్పుడక్క డంతా చీకటి! చీకటి! చీకటి!

★

సినిమా వార్తలు

(9 వ పేజీ తరువాయి)

నిర్మాతలకు హుకుం జారీచేయడం మొద లెడితే, తనగొయ్యి తానే తవ్వుకున్నట్లవు తుంటికదా!

కొత్తగా పరిచయంగావింపబడే హీరో, హీరోయిన్లుకూడా తమకు ఫలానా టెయిలర్ కావాలి, ఫలానా మేకప్‌మెన్ కావాలి అని అప్పుడే కోరుతున్నట్లు చాలా చోట్ల వినబడుతోంది. సిక్కు పరిస్థితికూడా పురిట్లోనే సంధికొట్టినట్లవుతుంది. అసలు ఇలాంటి కోరికలను ప్రోత్సహించకుండా చూసేబాధ్యత నిర్మాతలది. అందరూ కలిసికట్టుగా ఇలాంటి షరతులను తిరస్క రించాలి. అయినా నిర్మాతలలో ఐక మత్యమేదీ?

ప్రతిభావంతుడు సింగీతం శ్రీనివాసరావు

నెల్లూరీయుడు సింగీతం శ్రీనివాసరావు విద్యాధికుడు, కవి. కె. వి. రెడ్డి శిష్యరికం చేసి, గురువుకుతగ్గ శిష్యుడనిపించు కున్నాడు. ఇటీవల "పుష్పకవిమానం" చిత్రంతో అఖిలభారత ఖ్యాతినార్జించాడు. "కె. వి. రెడ్డి సూపర్ డైరెక్టర్ అవార్డు" కూడా పొందాడు. అయినా, ఇంతటి ప్రతిభావిశేషాలున్న వ్యక్తిని తెలుగు చిత్ర పరిశ్రమ ఎందుకు వుపయోగించుకోలేక పోతోంది!

కాకాపట్టడం, భుజాలురాసుకుని తిర గడం సింగీతానికి తెలీదు. ఎలాగైనా ఛాన్సు సంపాదించాలని అర్థరాత్రులు తొక్కడు. ఈ అర్హతలు లేవుగనుకే రాణించలేకపోతున్నాడు.

నిర్మాతలకు మంచిచిత్రాలు అక్కర్లేదు. క్రమశిక్షణపాటించే దర్శకులు అక్కర్లేదు. కథ అక్కర్లేదు. కావలసింది నటీనటులు మాత్రమే. ఈ పరిస్థితి మారే వరకు సింగీతం లాంటి ప్రతిభగల దర్శకులు తెరకు దూరంగా వుండిపోవలసిందే.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రూ. 50-00
ఆరునెలలకు	,, 26-00

విడిప్రతి ఒక్కరూపాయి

In the Court of the Prl. Dist. Munsif of Chittoor
(In the matter of Estate of late M. S. Kesavachari)
O. P. No. 14 of 1988

M. K. Jagadamba —Petitioner
Respondents Nil.

The petitioner herein has filed the above O. P. to declare her legal heir and successor to the estate of late M. S. Kesavachari. Anybody having objection may come and object before the above court on 6-5-88 at 10-30 a. M.

V. Rajagopal,
Advocate.

దర్శి డి॥ ము॥ కోర్టులో
I. A. No. 127/88
O. S. No. 111/88

గుర్రం గోపాలయ్య వగైరాలు - వాదులు
సంగన వెంకటయ్య వగైరాలు - ప్రతివాదులు

ప్రకాశం జిల్లా, దర్శి మండలంలోని తిమ్మారెడ్డిపురం గ్రామ రామాలయ మును అన్నికులములవారు వుపయోగించు టకు అందరి తరపున వాదులు రెప్రజెం టేటివ్ కెపాసిటీలో ఈ దావా దాఖలు చేసియున్నారు. ఇందు యందువిషయమై ఎవరికైన ఆక్షేపణలు వున్నయెడల 6-5-88 తేది వుదయం 10-30 గం॥కు కోర్టులో హాజరై తెలుపుకొనవలెను

వాయిదా తేది 6-5-88

ఎస్. వి. ఎస్. శిరాశాస్త్రి
వాదుల అడ్వొకేటు

పెద్దచెరుకూరు గ్రామపంచాయితి
టెండరు నోటీసు

నెల్లూరు మండలం, పెద్దచెరుకూరు గ్రామ పంచాయితీకి 1988-89 సం॥నకు గొల్లపుడావులు విడిభాగములు మరియు పబ్లిక్ కొళాయిలు విడిభాగములు దఫాలు వారిగా సరఫరా చేయుటకు టెండరు ధరా వత్తు రూ. 20/-లు 2) 40 W. స్ట్రా బల్బులు, హోల్డర్లు, వైరు, చోకులు, స్టార్టర్లు 4 అ. 40 W. ట్యూబులు వగైరా దఫాలువారిగా సరఫరాచేయుటకు క్రాంప్టన్ గ్రీవ్స్ సిల్వేనియా ఎలక్ట్రిక్, ఫిలిప్స్ ఆథరైజ్డ్ ఎలక్ట్రికల్ డీలర్స్ వద్దనుండి 15-5-88 తేది ఉదయం 10 గం॥ లోగా సీల్డు టెండర్లు కోరడమైనది. టెండరు ధరా వత్తు రూ. 50/- చెల్లింపు రసీదులను టెండరుకు జతపరచవలెను. ఇతర వివర ములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసు కొనవచ్చును.

చెరుకూరు రామయ్య
సర్పంచ్

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూ ప్రింట్లు వగైరాలకు మీరు ఇచ్చేనమ్మకమే మా
ఆటో జెరాక్స్ నందు
విశేష సరఫరా అందరాయం … ప్రతిసమ్మతికి, తక్కువ సౌకర్యములో ప్రింట్లు … పూర్తిచేసి ఇవ్వగలము.
ఆటో జెరాక్స్
రాజా థియేటర్ ఎదురు-నెల్లూరు
గ్రాఫిక్స్ : జెరాక్స్ ఫోన్ : 3049

… 50/- … తగ్గింపు
మీరు మెచ్చే అన్ని రకములైన గ్యాస్ స్టౌలు మావద్ద నరసమైన ధరలకు లభించును



పరిమిత ఉత్తరువు:
కొత్త గ్యాస్ కనెక్షన్ తీసికొను నపుడు వినియోగదారులు గ్యాస్ స్టౌను విధిగా గ్యాస్ డీలర్లవద్దనే కొననవసరంలేదు. వారి యిష్టం వచ్చినచోట వారిచిచ్చిన స్టౌను ఐ. ఎస్. ఐ. మార్కు వుంటే దాన్ని ఖరీదు చేసుకోవచ్చు.
రెడ్డి & రెడ్డి
ట్రంకు రోడ్డు, నెల్లూరు. ఫోన్ 3666

నవలాకులతోట గ్రామపంచాయితి
టెండరు నోటీసు

నెల్లూరు మండలము నవలాకులతోట గ్రామపంచాయితీకి 1988-89 సం॥నకు గొట్టపు బావులు విడిభాగములు దఫాలు వారిగా సరఫరా చేయుట : టెండరు ధరా వత్తు రూ. 25/- 2) 40 W. స్ట్రా బల్బులు, హోల్డర్లు, వైరు, చోకులు, స్టార్టర్లు 4 F 40 W. ట్యూబ్‌లు వగైరా దఫాలువారిగా సరఫరాచేయుటకు క్రాంప్టన్ సిల్వేనియా, హెచ్. ఎం. టి., జి. ఇ. సి., ఫిలిప్స్ ఆథరైజ్డ్ ఎలక్ట్రికల్ డీలర్లవద్ద నుండి 14-5-88 తేది ఉ॥ 10 గం॥లోగా సీల్డు టెండర్లు కోరడమైనది. టెండరు ధరావత్తు రూ. 50/-లు చెల్లించి రసీదును టెండరుకు జతపరచవలెను, ఇతర వివర ములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసు కొనవచ్చును.

యం. డి. రెహమాన్, సర్పంచ్

విజయవాడ 1వ అ॥డి॥ము॥ కోర్టులో
O. S. No. 196/1984
E. P. No. 333/1987

Between :
రామల సుబ్బారెడ్డి -డి. హో.
and
ఉప్పు వెంకయ్య జె. డి. ఆర్.

ఈ నంబరు డిక్రీలోక్రింద జెడిఆర్ బాకీకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట 4-5-88 తేది ఉ॥ 10-30 గం॥ నుండి వేలం వేయ బడును. ఆసక్తిగలవారు పాట పాడుకొన వచ్చును.

వేలం కావలసిన స్థిరాస్తి వివరం

కృష్ణాజిల్లా మైలవరం సబ్‌రిజిస్ట్రారు యిలాకా కొండూరు మండలం నందిగం గ్రామములోని(అర్ ఎస్ 88/2 పాత నం.) (కొత్త నం. అర్ ఎస్ 88/2)లు 9.78ల్లో 1.118 హె॥ లో మెరకభూమి వుల్లం భూమికి హద్దులు; తూ) వల్లూరు వెంకట రావు ద) వల్లూరు రామమ్మ ప) వల్లూరు కోటేశ్వరరావు కొంత మరియు వంటకాల్వ కొంత ఉ) చెరువు

డి హో విలువ రూ. 20,000/-
అదినా విలువ రూ. 22,000/-
వేలం వాయిదా 4-5-1988

విజయవాడ — వి వి కృష్ణాశాస్త్రి
డి హో తరపు అడ్వొకేటు

పెండ్లిండ్లు

మాజీ మంత్రిగారి కుమారుడు

రైతుల్లో రైతుగా, పిల్లల్లో పిల్లగా, వ్యాపారుల్లో వ్యాపారిగా, ఉద్యోగస్థుల్లో ఉద్యోగస్థుగా, రాజకీయ వాదుల్లో రాజకీయవాదిగా ఎక్కడుంటే అక్కడ వారిలో కలిసిపోయే గొంతు గుండె గలిగిన కోవలి, మాజీ కాంగ్రెస్ మంత్రి, స్నేహశీలి శ్రీ కె. రోశయ్య కుమారుడు కె. ఎస్. ఎన్. మూర్తి బి. కాం., కావల్లి, శ్రీ రేబెల్ల సత్యనారాయణ పుత్రిక సుహాసిని వివాహము ఏప్రెల్ 1 తేది కావల్లి రోటరీ కళ్యాణ మండపంలో జరిగింది.

* *

సిద్ధిపురం పుత్రుడు శ్రీ కంబేపల్లి శ్రీరాములయ్య పుత్రిక లత, దువ్వూరు స్వర్గీయ దాలగుంట శ్రీహరిరావు పుత్రుడు సుగుణాకరరావు కళ్యాణం ఏప్రెల్ 3తేది నెల్లూరు సర్వేపల్లివారిపేట ఆర్య వైశ్య కళ్యాణనిలయంలో జరిగింది.

కడప కళ్యాణం

కడప విద్యుచ్ఛక్తిశాఖలో (ఎ.పి.ఎస్.ఇ.బి) సూపరింటెండింగ్ ఇంజనీరుగా వున్న నెల్లూరీయుడు శ్రీ ఎ. వి. రామిరెడ్డి తనయుడు డాక్టర్ రామచంద్రరెడ్డి;గుంటూరు-మేజరు పి. ఆర్. రెడ్డి కుమార్తె డాక్టర్ శ్రీలత వివాహం 8 తేది కడప పట్ స్టేషన్ క్వార్టర్సులో జరిగింది.

జిల్లాకు బంధువర్గం, కడప అధికార అనధికార మిత్రబృందం - ఛీఫ్ ఇంజనీర్లతో సహా, అహూతులు పెద్దసంఖ్యలోనే పెండ్లికి హాజరయ్యారు.

మామిడిపూడి - అల్లాడి

మామిడిపూడి - అల్లాడి కుటుంబాల బాంధవ్యం తరతరాల కళకళలాడుతూ నిత్యంగా కొనసాగేట్లే వుంది.

ఆదాధ్మోత్రముకు కీర్తిశేషుడు మామిడిపూడి వెంకటరంగయ్యగారి మనుమడు మాజీ రాజ్యసభసభ్యుడు, బంటనగరాల సీరముఖ్యుడు శ్రీ మామిడిపూడి ఆనందం కుమారుడు రవీంద్ర మిత్రం; వెంకటరంగయ్యగారి దౌహిత్రుడు, మణిపాల్-కస్తూరిబా మెడికల్ కాలేజిలో పీడియాటిక్స్ ప్రొఫెసర్‌గా వున్న నెల్లూరీయుడు డాక్టర్ అల్లాడి వెంకటేష్ కుమార్తె; అంటే డాక్టర్ మహాదేవయ్య - అన్నపూర్ణమ్మ గార్ల మనుమరాలు అన్నపూర్ణ పాణిగ్రహణం తిరుపతి లక్ష్మివెంకటేశ ఆలయంలోని కళామందిర్‌లో 11 తేది జరిగింది.

కౌన్సిలర్ పెండ్లి

ఐదవవార్డు తెలుగుదేశం మునిసిపల్ కౌన్సిలరు ఇంజనీర్ శ్రీ పి. శ్రీమన్నారాయణ కృష్ణవేణిని జీవిత భాగస్వామిగా 23 తేది స్వీకరించారు.

నాగరికత ముదిరిపోయింది; అమ్మాయి తల్లిదండ్రుల వూరు పేరు అహూతులు తెలుసుకున్నారేమో శ్రీమన్నారాయణ పెండ్లిపత్రికను బాల పొదుపు చేశారు. వివాహం కపటపటిల్లాపుల్లంపేటలోని భావనారుషి ఆలయంలో జరిగింది. ★

అశోక్ గజపతిరాజు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా వ్యవహారాలలో కలగజేసుకుంటూ ఇబ్బందులు సృష్టించే యత్నం చేస్తుండటం వల్ల శ్రీ అశోక గజపతిరాజు మనస్తాపానికి గురవుతున్నారని పార్టీ వర్గాలవారు అంటున్నారు. గద్దె బాబూరావును అదుపులో వుంచడానికి పార్టీ నాయకత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంవల్ల గిలసమయం చూసుకొని రాజీనామా చేయడానికి శ్రీ రాజు చెప్పుల్లో కాళ్ళు పెట్టుకు కూర్చున్నట్లుగా తెలుస్తున్నాడు. ★

గుండాలమ్మపాలెం గ్రామపంచాయితీ

టెండరునోటీసు

కొడవలూరు మండలం గుండాలమ్మపాలెం గ్రామ పంచాయితీకి 1988-89 సం॥ లకు 40 వాట్సు స్యూబ్‌లైట్లు 4, ట్యూబులైట్లు చౌకులు, స్టార్టర్లు, వైర్లు విడిభాగములు క్రొత్తవి. 4' ట్యూబులైట్లు, ఫిట్టింగ్సు మొదలగునవి దఫాలవారిగా సరఫరా చేయుటకు ఎలక్ట్రాన్ బజాల్ క్రాంప్టన్ అతరైట్లు డీలర్సునుండి మాత్రమే ధరావత్తు 25/- మరియు బోర్‌వెల్ విడిభాగములు 1988-89 సం॥ లకు సరఫరా చేయుటకు ధరావత్తు 25/- టెండర్లు 2-5-88 తేది ఉదయం 11 గం॥ హాజరై స్వీకరించబడి అదేరోజు 11-30 గం॥ హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరవబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొన వచ్చును.

మారంరెడ్డి సురేంద్రమోహనరెడ్డి
సర్పంచ్

Phone: 4644 / 5967



Infant Jesus JUNIOR COLLEGE

KONDAYAPALEM (PO),
NELLORE. 524004.

For Further details Contact,
PRINCIPAL,
INFANT JESUS PUBLIC SCHOOL,
NELLORE-4.

రంజాన్ పండుగ సందర్భముగా

అన్నిరకముల, ఫ్యాన్సీ చీరలు లభించు షోరూమ్.

న్యూ మోడల్స్.

మైసూరు క్రేప్, చందేరి, కంచి ప్రింట్సు, చీరలు, లంగాలు, అన్ని రకముల, శిల్కు, మిల్లు కాటన్ కాటీస్ లభించు ప్రత్యేక మహిళా షోరూమ్.

ఆథరైజ్‌డ్ షోరూం — ఫోన్ 5095

Garden* VIMAL SARITA FABRICS

రూప్‌సాగర్

కాపువీధి ~ నెల్లూరు ~ 1

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రముఖ కళాశాలలందు 20 సంవత్సరములు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన 'శ్రీ వై. వి. చలపతిరావు'గారి నేతృత్వంలో స్థాపింపబడిన

"రావూస్ అకడెమిక్స్"

వెంగళరావునగర్, కావలి, నెల్లూరు జిల్లా. ఫోన్ నం: 417

1. కావలి రెసిడెన్షియల్ కాలేజి :

   జూనియర్ మరియు సీనియర్ ఇంటర్మీడియెట్ క్లాసులతో ప్రారంభము. ఇతర కాలేజీలలో జూనియర్ ఇంటర్మీడియెట్ చదివిన వారు సీనియర్ ఇంటర్మీడియెట్‌లో చేరవచ్చును. బాలబాలికలకు ప్రత్యేక హాస్టలు వసతులు.

2. కోచింగ్ సెంటర్ : ఐ.ఐ.టి, ఇంజనీరింగ్, మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలకు ప్రత్యేక శిక్షణతోబాటు నట్టైప్పువారీ శిక్షణ.

3. ట్రైనింగ్ సెంటర్ : ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్., గ్రూప్ 1, గ్రూప్ 2, ఎల్.ఐ.సి., బ్యాంక్ సర్వీసెస్ పరీక్షలకు శిక్షణ.

4. ఇంగ్లీషు మీడియం మోడల్ స్కూల్ : ఎల్.కె.జి. యు.కె.జి., ఫస్ట్ క్లాసుతో ప్రారంభము ఆడియో, వీడియో, కంప్యూటరులతో కూడా శిక్షణ ప్రత్యేక ఆకర్షణ.

ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారములు 15/- రూ.లు చెల్లించి పొందవచ్చును. వివరాలకు :

డైరెక్టర్.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001